31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శుక్రవారం,ఆగస్టు 21 ,2026 పేజీలు : 8

### రాష్ట్రంలో కాంగ్రెస్ విచ్ఛిన్నానికి

# రేవంత్ రెడ్డే కారణం

**-నూకపల్లి కాలనీలో మౌలిక సదుపాయాలు శూన్యం**

**-నూకపల్లి డబుల్ బెడ్రూం ఓటర్ల నమోదులో అధికారుల నిర్లక్ష్యం**

**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 20 :** రాష్ట్రంలో కాంగ్రెస్ విచ్ఛిన్నానికి రేవంత్ రెడ్డే కారణమని, నూకపల్లి కాలనీలో మౌలిక సదుపా యాలు శూన్యమని, నూకపల్లి డబుల్ బెడ్రూం ఓటర్ల నమోదులో అధికారుల నిర్లక్ష్యం వహించారని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ-మిగతా 2లో



### బాల్య వివాహ రహిత

# జిల్లాగా తీర్చిదిద్దాలి

**-బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన**


**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 20:** జగిత్యాల జిల్లాను పూర్తి స్థాయిలో బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్య వివాహాల నిషేధ చట్టం--2006పై సూపర్‌వైజర్లు, సీడీపీవోలు, ఎంపీఓల కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బి.ఎస్. లతతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను గుర్తించడం, నివారించడం, బాధిత బాలికలకు రక్షణ కల్పించడం, సంబంధిత అధికారులకు సమాచారం అందించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్య వివాహాలు జరుగుతుండటం బాధాకరమని మర్రిపల్లి చందన అన్నారు. 16 నుంచి-మిగతా 2లో

### ఘనంగా అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ కార్నివల్






**చురకలు విలేఖరి, కరీంనగర్ ఆగస్టు 20 :** గ్రాండ్ పేరెంట్స్ నుండి చాలా విషయాలు నేర్చుకునేటివి చాలా ఉంటాయని ప్రత్యేకంగా అభివృద్ధి చెందినటువంటి విషయాలను చాలా స్పష్టంగా తెలుసుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల-మిగతా 2లో



జిల్లాలో ఇష్టారీతిలో స్క్రాప్ దుకాణాలు

# నిబంధనలు తుక్కేస్తున్నారు

చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 20 : మా వాడలో ఇళ్ల బయట ఉన్న ప్లాస్టిక్ వస్తువులు, ఇతర సామాగ్రి ఇళ్ల బయటకు వెళ్లి డ్రైనేజిలపై వేసే ఇనుప పలకలు, కొత్తగా నిర్మించుకుంటున్న బిల్డింగులలో వేసి ఉన్న ఇనుప సలాకలు, విద్యుత్ తీగలు కన్పించకుండా పోతున్నాయి. దొంగతనానికి గురైన వస్తువులు తుక్కు దుకాణాలకు విక్రయిస్తున్నారనే అనుమానం కలుగుతోందని జిల్లా కేంద్రంలోని పలు వాడల్లోని ప్రజలు పేర్కొంటున్నారు. కొత్త సలాకలు, రాగి తీగలు దొంగతనం చేసి తుక్కు దుకాణాలకే విక్రయిస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెడిపోయిన, పనికిరాని వస్తు సామాగ్రి, పడేసిన వస్తువులు, ఇవన్నీ తుక్కు దుకాణాల నిర్వహకులు సేకరించి రీసైక్లింగ్కు ఇతర సంస్థలకు చేర వేస్తూ లాభాలు గడిస్తుంటారు.

-మిగతా 2లో

## కరీంనగర్ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక-సీపీ గౌష్ ఆలం

**-అధ్యక్షుడిగా ఏ సతీష్, కార్యదర్శిగా నర్సింగరావు ఎన్నిక**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 20 :** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఎన్నికైంది. మొత్తం 34 మంది ప్రతినిధుల నుంచి 13 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంలో ప్రెసిడెంట్‌గా ఏ. సతీష్, పీసీ 3108 ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్లుగా బి. శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బి. వంశీకృష్ణ, ఎస్ఐ ఆఫ్ పోలీస్ ఎన్నికయ్యారు. సెక్రటరీగా సీహెచ్. నర్సింహారావు, ఎస్ఐ, జాయింట్ సెక్రటరీగా ఏ. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ 2166, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జె. ఓదయ్య, పీసీ 3514, ట్రెజరర్‌గా ఆర్. చంద్ర మౌళి, పీసీ 1834 ఎన్నికయ్యారు. యూనిట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎం. ప్రవీణ్ రెడ్డి (ఏఆర్ పిసి 2868), వి. మల్లేశం (ఏఆర్ పిసి 2612), బి. శ్రీధర్ (పిసి 3302), ఏ. తిరుపతి (పిసి 626), కె. మహేష్ (పిసి 3018), వి. శైలజ (డబ్ల్యుపిసి 576) ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## ఘనంగా అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ కార్నివల్

అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి  స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో వినూత్నంగా ఏర్పాటు చేసినటువంటి గ్రాండ్ పేరెంట్స్ కార్నివల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజా కార్యక్రమాన్ని చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని చాలా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ నుండి ఎన్నో విషయాలు నేర్చుకునేటి ఉంటాయని ప్రత్యేకంగా కుటుంబంలో వ్యవహరించే విధానం మరియు లక్ష్యాలను సాధించే మార్గాలను తెలుసుకొని అవలంబించాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రాండ్ పేరెంట్స్ ను ఆదర్శంగా తీసుకోవాలని మరియు వారి తెలిపిన విషయాలను తూచా తప్పకుండా అమలుపరిచి అగ్రగామిగా ఉండాలని  వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా గ్రాండ్ పేరెంట్స్ కి అనేక వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రాండ్ పేరెంట్స్ వాళ్ళ వయసును మర్చిపోయి క్రీడల్లో  పాల్గొని వాణి ఆనందాన్ని రెట్టింపు చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రాండ్ పేరెంట్స్ ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు ఆలోచింపచేసాయి. అనేక అద్భుతమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారిని సాదరంగా సన్మానించి, అభినందించి భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టి గ్రాండ్ పేరెంట్స్ లో నూతన ఉత్సాహాన్ని నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 20 :** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు జగిత్యాల జిల్లాలో పర్యటించనున్న నేప థ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి అధికారులను ఆదేశించారు.

# నిబంధనలు తుక్కేస్తున్నారు

**మొదటి పేజీ తరువాయి..**అయితే ఈ దుకాణాలు చాలా వరకు నింబంధనలు పట్టించుకోవడం లేదు. పైపెచ్చు స్థానికులకు ఇబ్బందికరంగా జనావాసాల నడుమనే ఈ తుక్కు దుకాణాలను ఏర్పాటు చేస్తుండడం వలన ప్రజలు అవస్థలకు గురవుతు న్నారు. తుక్కు దుకాణదారులు ఎక్కువగా ప్లాస్టిక్, ఆటవస్తువులను సేకరిస్తుంటారు. వీటితో పాటు గాజు, ఇనుప వస్తువులుం టాయి. వాటిని ఆ దుకాణాల వద్దనే తు క్కు తుక్కుగా చితకొట్టి బస్తాలో నింపు తుంటారు. నిల్వ చేసే వస్తువుల్లో చాలా వరకు అగ్ని ప్రమాదాలకు ఆస్కారమి చ్చేవే. ఏ చిన్న ప్రమాదం చోటు చేసు కున్నా క్షణాల్లో చుట్టు ప్రక్కల మంటలు వ్యాపించేందుకు దోహం చేస్తుంటాయి. గాజు పాత్రలైతే వేడికి వ్యాకోచించి విస్పోటం చెందుతాయి. ఏదైనా ప్రమాదం జరిగితే మంటలను ఆర్పటా నికి అగ్నిమాపక సిబ్బందికి కష్టసాధ్య మవుతుంది. చుట్టు ప్రక్కల ఇండ్ల, భవంతులకు సైతం అగ్ని ప్రమాదాలకు గురై ఆస్తి, ప్రాణనష్టం జరిగే అవకాశముంటుంది. జనావాసాలు, వ్యాపార సముదాయాలు ఉన్న ప్రాంతాల్లోనే యథేచ్ఛగా తుక్కు దుకాణాలు నిర్వహిస్తుండడంతో ప్రమదాలకు ఆస్కారమిచ్చినట్లవుతోంది. జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియం ప్రక్కన, కొత్త బస్టాండ్ నుంచి చల్గల్ వెళ్లే రోడ్డులో, ప్రధాన కూరగాయాల మార్కెట్ సమీపంలో, జనావాసాలకు నడుమ దుకాణాలను నిర్వహిస్తున్నరు. దుకాణాలకు అనుమతి ఉందా లేదా అని పర్యవేక్షించాల్సి అధికారులు మామూళ్ల తీసుకుంటూ తగు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. కనీసం ట్రేడ్ లైసెన్సు కూడా పొందకుండా కొందరు దుకాణాలు జిల్లాలోని పలు మండలాల్లో ఏర్పాటు చేస్తున్నారంటే పరిస్థితి ఏలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**పన్ను కట్టరు...**

ఏడాదికి రూ.20 లక్షల వ్యాపారం దాటితే జివిస్టి కింద పన్నులు చెల్లించాలి. కొందరు తప్పుడు లెక్కలతో పన్నులను తప్పించుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

**చట్టం ఏం చెబుతుందంటే...**

**హరి అశోక్ కుమార్, సీనియర్ న్యాయవాది, జగిత్యాల....**

జనావాసాల్లో, జాతీయ రహదారులకు అనుకొని తుక్కు దుకాణాలను నిర్వహించరాదని చట్టప్రకారం నింబంధనలున్నాయి. అధికారుల నుంచి అనుమతి పొందాలి. అగ్ని ప్రమాదాల నివారణకు వీలుగా ఏర్పాట్లు తప్పనిసరి పాటించాలి. ట్రేడ్ లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. అగ్ని నివారణ యంత్రాలు తప్పనిసరిగా దుకాణాల్లో ఉంచాలి. స్క్రాప్ కొనుగోలు విక్రయాలు బిల్లు చెల్లింపుల ద్వారా జరగాలి.

# బాల్య వివాహ రహిత...

**మొదటి పేజీ తరువాయి....**

18 ఏళ్ల మధ్య బాలికలు గర్భం దాల్చుతున్నట్లు పీహెచ్‌సీల నుంచి వస్తున్న గణాంకాలు బాల్య వివాహాల సమస్య ఇంకా ఉన్నట్లు సూచిస్తున్నాయని తెలిపారు. 18 ఏళ్లలోపు గర్భం దాల్చిన మహిళల వివరాలను నిరంతరం పర్యవేక్షించి, బాల్య వివాహం జరిగిందా లేదా అనే విషయాన్ని అధికారులు పరిశీలించాలని సూచించారు. బాల్య వివాహం జరిగిన తర్వాత అడ్డుకోవడం కంటే ముందుగానే అవగాహన కల్పించి నివారించడం ముఖ్యమన్నారు. బాల్య వివాహాల బాధితులను సొంత పిల్లలుగా భావించి వారికి రక్షణ, న్యాయం అందించాలని సూచించారు. జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాల్య వివాహాలను అడ్డుకునే వారిని అభినందించి ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి బాలికకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా చూడాలని చందన అన్నారు. ఏ బాలికైనా పాఠశాలకు దూరమైతే వెంటనే గుర్తించి తిరిగి విద్యలో కొనసాగించాలని సూచించారు. అవసరమైతే వృత్తి విద్య, నైపుణ్య శిక్షణ అందించాలన్నారు. ప్రతి గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా ప్రకటించే దిశగా చర్యలు చేపట్టాలని, బాలురకు చిన్ననాటి నుంచే మహిళలను గౌరవించడం, సమానత్వ భావనతో వ్యవహరించడం నేర్పించాలని సూచించారు. మహిళలపై హింస, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సమస్యలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ కట్నం, బాల్య వివాహాలు, ఇంట్లో మహిళలపై హింస తీవ్రమైన నేరాలని అన్నారు. చట్ట ప్రకారం బాలికకు కనీసం 18 సంవత్సరాలు, బాలుడికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం జరగాలని తెలిపారు. సమాజంలో నెలకొన్న అభద్రతా భావం బాల్య వివాహాలకు ప్రధాన కారణాల్లో ఒకటని పేర్కొన్నారు. ఆడపిల్లలకు తల్లిదండ్రులు అందించాల్సిన అత్యంత విలువైన ఆస్తి చదువేనన్నారు. బాలికలను చిన్ననాటి నుంచే ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడేలా విద్య, నైపుణ్యాలు అందించాలని సూచించారు. బాలురకు మహిళలను గౌరవించడం, సమానత్వ భావనతో వ్యవహరించడం నేర్పించాలని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితర క్షేత్రస్థాయి సిబ్బందికి బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన కల్పించడం ద్వారా అనేక బాల్య వివాహాలను ముందుగానే గుర్తించి అడ్డుకోగలిగామని తెలిపారు. బాల్య వివాహం నిర్వహించడం, సహకరించడం లేదా అందులో పాల్గొనడం చట్టపరంగా నేరమని పేర్కొన్నారు. బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. కలెక్టర్ సహకారంతో బాల్య వివాహాల నుంచి రక్షించిన బాలికలకు ఉచిత విద్య అందిస్తున్నామని, బాలురకు విద్యతో పాటు నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ విచ్చిన్నానికి...

**మొదటి పేజీ తరువాయి..**భవన్ లో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ 2008లో జగిత్యాల పట్టణంలోని నిరుపేదలకు 4000 ఇళ్లు మంజూరయ్యాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్, సిద్దిపేట తర్వాత అత్యధికంగా జగిత్యాలలోనే 4000 డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. అప్పటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ వీటికి శంకుస్థాపన చేశారని తెలిపారు. 2023 ఎన్నికలకు ముందు 3500 మందికి పట్టాలు పంపిణీ చేశారని, పట్టాలు ఇచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇంకా సమస్యలు పరిష్కారం కాలేదని విమరి పంచారు. నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో సుమారు 4000 కుటుంబాలు నివసిస్తున్నా సర్ ప్రక్రియలో ఒక్క ఓటు కూడా నమోదు కాలేదని ఆరోపించారు. ఓటర్ ఎక్కడ నివాసం ఉంటే అక్కడే పేరు నమోదు చేయాలని, జిల్లా యంత్రాంగం నిబంధనలకు విరుద్ధంగా గత ఎన్నికల జాబితాను ఆధారంగా తీసుకుందని మండిపడ్డారు. దీనికి జిల్లా కలెక్టర్ బాధ్యత వహించాలా, బీఎల్ఎల నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. 1200 మంది ఓటర్లు ఉంటే అదనపు బూత్ ఏర్పాటు చేయాలని ఈసీ నిబంధన ఉన్నా అమలు చేయడం లేదన్నారు. 4000 మందికి ఒక్క రేషన్ దుకాణం కూడా లేదని, రవాణా సదుపాయం, పాఠశాల, డంపింగ్ యార్డ్ సమస్యలు ఉన్నాయన్నారు. రేషన్ కోసం ప్రజలు పాత ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నూకపల్లిలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడే కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు వినతి ఇచ్చానని గుర్తు చేశారు. 2009లో మంజూరైన నూకపల్లి అర్బన్ హౌసింగ్ లో 1625 ఇళ్లు వివిధ దశల్లో పెండింగ్ ఉన్నాయని, డబుల్ బెడ్రూం లో మిగిలిన ఇళ్లు, ఎల్2 లబ్ధిదారులకు ఎప్పుడు కేటాయిస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కావాలంటే ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లాలని అంటున్నారని, ఇళ్ల మంజూరు అధికారం ఎమ్మెల్యేకు ఇచ్చారా, జగిత్యాలను ఎమ్మెల్యేకు లీజుకు ఇచ్చారా అని నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షలకు గాను రూ.3.40 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని, ఆరు నెలలుగా ఫైనల్ బిల్లులు ఆపారని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు. భూ భారతి, 22ఏ భూముల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని, ఎమ్మార్వోలకు చట్టంలో లేని అధికారాలు ఇచ్చి అవినీతికి ఆస్కారం కల్పిస్తున్నారని విమర్శించారు. బీర్పూర్, రాయికల్ లో అధికారులు ఏసిబికి పట్టుబడుతున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విచ్చిన్నానికి రేవంత్ రెడ్డే కారణమని, రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఉండదని జోస్యం చెప్పారు.

## ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 20 :** కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐసీటీసీ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు హెచ్ఐవీ /ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అపోహలు-వాస్తవాలు తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. హెచ్ఐవీ / ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని ఐసీటీసీ సెంటర్ సిబ్బంది తెలిపారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు స్నేహితుల్లోనూ వ్యాధిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సందీప్ ఐసీటీసీ సెంటర్ కౌన్సిలర్ మల్లికార్జున్ ల్యాబ్ టెక్నీషియన్ మొహమ్మద్ సాజీద్ అలీ ఎన్‌జీవో ప్రతినిధి శంకర్ రమ్యతో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరుట్లలో మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు కేసు నమోదు

**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు 20 :** కోరుట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు 19న కోరుట్ల పట్టణంలోని కళ్లూర్ రోడ్డులో ఈ ఘటన జరిగినట్లు ఫిర్యాదు అందింది. బాధితురాలు 17 ఏళ్ల బాలికగా కోరుట్లలోని ఓ షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో ఆమెకు పరిచయం ఉన్న వ్యక్తి బైక్‌పై ఇంటి వద్ద దింపుతానని చెప్పి ఆమెను బలవంతంగా బైక్‌పై ఎక్కించుకుని కళ్లూర్ రోడ్డు వైపు తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి బెదిరించి బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటన అనంతరం ఇంటికి చేరుకున్న బాలిక జరిగిన విషయాన్ని తల్లికి చెప్పడంతో ఆమె కోరుట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలికి అవసరమైన వైద్య సహాయం ఇతర సహాయక చర్యలను చట్టప్రకారం అందిస్తున్నట్లు తెలిపారు. మైనర్ బాధితురాలి గోప్యతను కాపాడేందుకు ఆమెకు సంబంధించిన వ్యక్తిగత వివరాలతో పాటు నిందితుడి గుర్తింపు వివరాలను పోలీసులు వెల్లడించలేదు.

# సన్నరకం వరి రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

**- సెప్టెంబర్ 10 చివరి అవకాశం.. నమోదు చేసుకోకపోతే బోనస్ రాదు**

**- మండల వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్‌కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (20) :** ప్రభుత్వం నిర్దేశించిన సన్న రకాల వరి సాగు చేస్తున్న రైతులు తమ పంట వివరాలను సెప్టెంబర్ 10లోగా తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్‌కుమార్ సూచించారు. పంట నమోదు ప్రక్రియ, ప్రభుత్వం అందించే బోనస్‌పై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిసు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన తెలంగాణ సోనా, ఆర్ఎన్ఆర్ 15048, సోనా మసూరి, బీపీటీ 5204, కేఎన్ఎం 1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూజీఎల్ 44, కేఎన్ఎం 7715 తదితర సన్న రకాల వరి సాగు చేస్తున్న రైతులు గడువులోగా పంట వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తమ మొబైల్ నంబర్ లేదా పట్టాదారు పాస్‌బుక్ నంబర్ ద్వారా సంబంధిత విత్తన డీలర్ వద్ద పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పంట వివరాలు నమోదు చేసుకున్న అర్హత కలిగిన రైతులకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 500 బోనస్ అందజేస్తుందని వివరించారు. సొంత విత్తనాలు వినియోగించిన లేదా ఇతర రైతుల నుంచి విత్తనాలు పొందిన రైతులు సంబంధిత ఏఈఓను సంప్రదించి రైతు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించి పంట నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికాకుండా పంట నమోదు ప్రక్రియపై సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. నిర్ణీత గడువు సెప్టెంబర్ 10లోగా పంట వివరాలను నమోదు చేసుకుని ప్రభుత్వం అందించే క్వింటాల్‌కు రూ. 500 బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎఓ రాజ్‌కుమార్ రైతులకు సూచించారు.

# పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ మధు

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కాంపోనెంట్ పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి బండారి మధు గురువారం సందర్శించారు. మండలంలోని ఫకీర్ కొండాపూర్ ,తిమ్మాపూర్ ప్రైమరీ స్కూల్ లను సందర్శించిన ఆయన పాఠశాలల్లో కొనసాగుతున్న విద్యాబోధన, విద్యార్థుల అభ్యసన ప్రక్రియలను పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న బోధనను ఎంఈఓ పరిశీలించి, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను మరింత మెరుగు పరిచేలా బోధనాభ్యసన ప్రక్రియలను కొనసాగించాలని ఉపాధ్యాయులకు



సూచించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధనా పద్ధతులను అవలంబిస్తూ, ప్రతి విద్యార్థి అభ్యసనా సామర్థ్యాన్ని గుర్తించి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పాఠశాల ల్లోని పూర్వ ప్రాథమిక విభాగాలను సందర్శించిన ఎంఈఓ, ప్రభుత్వం సరఫరా చేసిన బోధనాభ్యసన సామగ్రిని పరిశీలించారు. చిన్నారులకు బోధనను ఆసక్తికరంగా, సులభంగా అర్థమయ్యే విధంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాశాఖాధికారి బండారి మధు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఎఫ్ఎల్ఎన్, తొలిమెట్టు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి, ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి విద్యార్థులకు

# ఉచిత యూనిఫాంల పంపిణీ

**-ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు, 20 :** కోరుట్ల పట్టణంలోని 14వ వార్డు అంగన్వాడి కేంద్రంలో గురువారం విద్యార్థులకు ఉచిత యూనిఫాంల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ హాజరయ్యారు. వారి సమక్షంలో కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్



మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు ప్రభుత్వం అనేక సంక్షేమ సదుపాయాలను అందిస్తోందన్నారు. ఇందులో భాగంగానే ఉచితంగా యూనిఫాంలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు విద్యకు అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను ప్రతి చిన్నారి సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు ,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముగిసిన పాఠశాల సముదాయ సమావేశాలు

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని పాఠశాల సముదాయాల రెండు రోజుల సమావేశాలు గురువారం తో ముగిశాయి. మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ మొదటి రోజు గోదురు ఉన్నత పాఠశాలలో,



రెండో రోజు ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. సమావేశాల్లో గత నెలలో ఉపాధ్యాయులకు అందించిన శిక్షణలోని (ఎఫ్ఎల్ఎన్) ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అంశంపై చర్చించారు. ముఖ్యంగా విద్యార్థుల బేస్‌లైన్ పరీక్ష ఫలితాలను విశ్లేషించి, ప్రతి పాఠశాలలో ఏయే సబ్జెక్టుల్లో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో గుర్తించాలని సూచించారు. బేస్‌లైన్ ఫలితాల ఆధారంగా విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించి, తదుపరి మిడ్‌లైన్ పరీక్ష నాటికి వారు మెరుగైన పురోగతి సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ సుచించారు. విద్యకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించుకోవడానికి పాఠశాల సముదాయ సమావేశాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, సీఆర్‌పీ రవీందర్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియపై అధికారులకు శిక్షణ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 20 :** జిల్లాలో సర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా పరిశీలన, సవరణ ప్రక్రియపై ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బిఎల్వోలు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్. లత మాట్లాడుతూ నో మ్యాపింగ్, అనామాలీస్ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చూడాలన్నారు. క్లెయిమ్స్, అభ్యంతరా స్వీకరణ, పరిష్కారంలో పారదర్శకత పాటించాలని, నోటీస్ ఫేస్లో అవసరం మైతే నోటీసులు జారీ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఐఆర్-2026 ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బిఎల్వోలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పంటకు ఫామ్ పాండ్ నిర్మించాలి



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 20 :** భూగర్భ జలాలను పెంచి, వర్షపు నీటిని సంరక్షించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించగా ప్రతి పంటకూ ఒక ఫామ్ పాండ్ ఉండాలని ఉద్దేశంతో మండలంలోని జగ్గాసాగర్, రంగరావు పేట గ్రామాల్లో సర్పంచులతో కలిసి ఎంపీడీఓ మహేందర్ చేతుల మీదుగా ఫామ్ పాండ్ నిర్మాణానికి భూమిపూజా చేసి ప్రారంభించారు. ఈ మేరకు ఎల్లి ముప్పు, నీటి ఎద్దడి నివారణే లక్ష్యంగా ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంత, ప్రతి గ్రామంలో రీఛార్జ్ పిట్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఇందులో ఏపిఓ లక్ష్మయ్య, సర్పంచ్ గుర్రం బాలరాజ్, పుల్ల సాయి గౌడ్, ఉప సర్పంచ్ కేశవేని పెద్ద రాజన్న, కార్యదర్శి విజయ్, మమత, విఓఏలు, ఉపాధి కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో ఆంజనేయస్వామి, కాలభైరవ స్వామి విగ్రహాల పునఃప్రతిష్ఠ



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు,20 :** కోరుట్ల పట్టణంలోని ఐలాపూర్ రోడ్డులో ఉన్న టీటీడీ కల్యాణ మండపం ప్రాంగణంలో ఎండోమెంట్ శాఖ ఆధ్వర్యంలో గురువారం శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టగా ఆంజనేయస్వామి, కాలభైరవ స్వామి విగ్రహాలు వెలుగులోకి వచ్చాయి. ఈ విషయాన్ని కోరుట్ల బీజేపీ పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ, బీజేపీ జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేణి నరేష్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే వారు అక్కడికి చేరుకుని ముదిరాజ్ సంఘం పెద్దలు, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆంజనేయస్వామి, కాలభైరవ స్వామి విగ్రహాలను శుద్ధి చేశారు. అనంతరం పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ, బీజేపీ జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేణి నరేష్, నెమురి విజయ్, ప్రేమ్, పాతర్ల సత్యం, సత్యనారాయణ తదితరులు, ముదిరాజ్ సంఘం పెద్దలు, కుల సభ్యులు, బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంస్కరణల సృష్టికర్త రాజీవ్ గాంధీ

### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు : జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు, 20 :** కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్‌లో బుధవారం దివంగత మాజీ ప్రధాని, మహానేత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ దేశంలో ఆధునిక సంస్కరణలకు రాజీవ్ గాంధీ బాటలు వేశారని అన్నారు. టెలికమ్యూనికేషన్, ఐటీ రంగాల అభివృద్ధికి పునాదులు వేసి, 18ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, గ్రామీణ ప్రాంతాలకు టెలిఫోన్ సౌకర్యాల విస్తరణ, విద్యా విధానంలో సంస్కరణలు, పొరుగు దేశాలతో స్నేహ సంబంధాల బలోపేతం వంటి అనేక కీలక నిర్ణయాలతో దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన దార్శనిక నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిలో రాజీవ్ గాంధీ మృతి చెందడం దేశానికి తీరని లోటని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తూ ఉగ్రవాదాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మాజీ అధ్యక్షులు కొంతం రాజం, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్లు తోట గంగాధర్, చిట్యాల లక్ష్మీనారాయణ, సోగ్రాబీ, కో-ఆప్షన్ సభ్యులు బొద్దూరి సతీష్, కాంగ్రెస్ నాయకులు దాసరి రాజశేఖర్, ఎల్ల రమేష్, నజ్జు, రిజ్వాన్ పాషా, శేఖర్ రెడ్డి, ఎతిరాజం నర్సయ్య, రమేష్, అక్బర్, వెంకటస్వామి, గంగాధర్, రాజేశం, దివాకర్, శ్రీరామ, అమరేందర్, ఎంభేరి సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కోరుట్లలో 12వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్

# ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం





**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు 20 :** కోరుట్ల కాలేజ్ గ్రౌండ్‌లో 12వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ (సౌత్ జోన్) పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ పోటీలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పట్టుదల పెంపొందుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వెలుగులోకి వస్తున్న ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అండర్-14, అండర్-16, అండర్-18, అండర్-20 విభాగాల్లో బాలబాలికలకు 60, 100, 200, 400, 600, 800, 1000 మీటర్ల పరుగు లాంగ్ జంప్ హై జంప్ షాట్‌పుట్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు క్రీడా అధికారులు కోచ్‌లు ఉపాధ్యాయులు విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు, 20 :** కోరుట్ల మండలంలోని ధర్మారం ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ఆట వస్తువులను సర్పంచ్ రంజిత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు చదువుతో పాటు ఆటలు, పాటలు, సృజనాత్మక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనేలా ప్రోత్సహించడం ద్వారా వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, పంచాయతీ కార్యదర్శి సల్మా సుల్తానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల జేఏసీ ఉద్యమానికి పెన్షనర్ల మద్దతు

### -టీపీసీఏ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 20 :** తెలంగాణ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర నాయకత్వం చైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో ప్రకటించిన ఉద్యమ కార్యాచరణకు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ తరపున రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీఎన్ జీవో సమావేశ మందిరంలో ఉద్యమ కార్యాచరణకు మద్దతుగా పెన్షనర్ల జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పీ ఆర్ సీ అమలు, పెండింగ్ లో ఉన్న 6 డీ ఏల విడుదల, సీ పి ఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరణ, ఉద్యోగులకు మెరుగైన ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. ఉద్యమంలో భాగంగా ఆగస్టు 27 న జగిత్యాల కలెక్టరేట్ ఎదుట ధర్నా, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం నిరసన, సెప్టెంబర్ 10న హైదరాబాద్ లో ధర్నా, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం నిరసన, సెప్టెంబర్ 10 న హైదరాబాద్ లో మహా ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పెన్షనర్లకు పిలుపు నిచ్చారు. పెన్షనర్లు ప్రభుత్వం కు వ్యతిరేకం కాదని, తమకు రావాల్సిన హక్కుల కోసం మాత్రమే ఉద్యమబాట పడుతున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఎస్. జి. పి ఏ జిల్లా అధ్యక్షులు పూసాల అశోక్ రావు, నాయకులు వెల్మల ప్రకాష్ రావు, ఎం డీ యాకోబు, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి, ధర్మపురి అధ్యక్షులు కే. గంగాధర్, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘం కృషి

**-సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగష్టు 20 :** ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యం లో రైతులకు దీర్ఘకాలిక రుణాల చెక్కుల ను పంపిణీ చేశారు. సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి చేతుల మీదుగా 10 మంది రైతులకు మొత్తం రూ. 62,80,000 లక్షల విలువైన దీర్ఘకాలిక రుణాల చెక్కులను అందజేశారు.ఈ రుణాలు పొందిన ఎల్లారెడ్డిపేటకు చెందిన ముగ్గురు రైతులు, నారాయణపూర్‌కు చెందిన ఒక రైతు, బొప్పాపూర్‌కు చెందిన ఇద్దరు రైతులు, పదిరకు చెందిన ఒక రైతు, బండలింగంపల్లికి చెందిన ఇద్దరు రైతులు, సింగారానికి చెందిన ఒక రైతు లబ్ధి పొందారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు రైతుల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడేలా దీర్ఘకాలిక రుణాలను పెద్ద ఎత్తున ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందిస్తున్నామని తెలిపారు.రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో కూడా అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. డైరీ, గొర్రెల పెంపకం, పట్టు పురుగుల పెంపకం, కోళ్ల పెంపకం, బోరు మోటార్లు, పైప్‌లైన్లు, భూమి అభివృద్ధి, కర్షకమిత్ర, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు తదితర అవసరాల కోసం సహకార సంఘాల ద్వారా అందించే దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలోలి వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు కనకట్ల,సుధాకర్, గంధ్ర ప్రభాకర్ రావు, రైతులు దొమ్మటి లక్ష్మీ-దేవయ్య, బందారపు భానుచందర్,బాధ రాజయ్య, ద్యాగాల లక్ష్మీ, లంబ పర్వతాలు, సంఘ సెక్రటరీ అజయ్ కుమార్, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

**-మాజీ ప్రదాని రాజీవ్ గాంధీ టెలికాం, ఐటీ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 20 :** భారత మాజీ ప్రదాని రాజీవ్ గాంధీ టెలికాం, ఐటీ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు రాజేఃదేర్ సర్పంచ్‌ల ఫోరం మండల అద్యక్షులు దోమ్మాటి నర్సయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాద్యక్షులు ముష్కం దత్తాద్రిగౌడ్ అన్నారు.దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.భారత మాజీ ప్రధాని, నవభారత డిజిటల్ విప్లవ పితామహుడని40 ఏళ్ల వయస్సులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టినారని వివరించారు. దేశంలో 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేశారని కొనియాడారు. నవోదయ విద్యాలయాల ద్వారా గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు.దేశంలో శాంతి, మత సామరస్యం, సమగ్రతను కాపాడుకోవాలని, రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండే శ్రీను,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్కే సాహెబ్, రాజేశం గుప్తా,మేడిపల్లి దేవానందం, బండారి బాల్ రెడ్డి, పందిర్ల లింగం గౌడ్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, చెన్ని బాబు దండు శ్రీనివాస్ నెమలిగొండ సత్తయ్య మూర్తి వెంకటేష్, ముద్దుల పద్మా రెడ్డి గంటాబుచ్చా గౌడ్ సాయి ప్రేమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనలో

# రాష్ట్ర స్థాయిలో జిల్లాకు రెండవ స్థానం

**-జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర ఈగల్ టీం ప్రశంసలు**

**-మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**-రాజన్న సిరిసిల్లను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 20 :** మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహించిన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా జూన్ 22 నుండి 26 వరకు నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు,ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా ఉండేలా పాఠశాలలు, కళాశాలలు, యువత, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించినందుకు రాష్ట్ర EAGLE ఫోర్స్ జిల్లాను రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానానికి ఎంపిక చేసింది.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ... జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం సమన్వయం తో ముందుకు సాగుతుందని, మాదకద్రవ్యాల నిర్మూలన ఒక్క పోలీస్ శాఖతోనే సాధ్యం కాదని, ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, యువత ప్రతి ఒక్కరూ భాగస్వాములై సహకరించాలని కోరారు.ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని జిల్లా ఎస్పీ ఈసందర్భంగా పిలుపునిచ్చారు.

# సిప్పలపల్లి గ్రామానికి త్రాగునీరు సాగునీరు ఇవ్వండి

**-జిల్లా కలెక్టర్కు సిపిఐ ప్రతినిధి బృందం**




**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట ఆగష్టు 20 :** ముస్తాబాద్ మండలం సిప్పలపల్లి గ్రామానికి త్రాగునీరు సాగునీరు ఇవ్వండి జిల్లా కలెక్టర్కు సిపిఐ ప్రతినిధి బృందం తరపున పార్టీ నాయకులు గుంటి వేణు పంతం రవిలు గురువారం వినతి పత్రం సమర్పించారు.ముస్తాబాద్ మండలం సిప్పలపల్లి గ్రామం 3000 జనాభా గలిగిన గ్రామం ఇక్కడ వర్షాకాలంలో కూడా ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందిస్తున్నారు ఇక ఎండకాలం అయితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించడం కష్టం మల్లన్న సాగర్ ద్వారా దుబ్బాక మండల నుండి డిఎల్ 4 ఉపకాల్వ అచ్చమయ్యపల్లి నుంచి గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి వస్తుంది గత రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి కాలువ పనులు జరగలేదు దీనికి ప్రధాన కారణం 89 ఎకరాల భూములు రైతులకు ఇయ్యాల్సిన పరిహారం ఆలస్యం కావడం మూలంగా ఆగిపోయినది కాలువ పనులు మొదలుపెట్టాలి రైతుల పరిహారం అందించాలి ముత్యాల గ్రామానికి డిఎల్ 4 ద్వారా నాలుగు చెరువుల కుంటలు నింపాలి తదానంతరము ముచ్చర్ల గ్రామం నుండి చిప్పలపల్లి గ్రామానికి మల్లన సాగర్ నీళ్లు చేరుకుంటుంది త్రాగునీరుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది మరియు సాగునీరుకు రైతాంగానికి ఎంతో మేలు చేస్తుంది తక్షణమే కాల్వపరులు మొదలుపెట్టి రైతాంగానికి పరిహారం అందించి 89 ఎకరాలకు పరిహారం అందించి కాల్వ పనులు మొదలుపెట్టి చిప్పలపల్లి గ్రామానికి తాగు సాగు నిరందించాలని సిపిఐ జిల్లా నాయకులు గుంటి వేణు పంతం రవి లు కోరారు,

# సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-బోయినపల్లి లోని చౌక ధరల దుకాణంలో ఆకస్మిక తనిఖీ**





**చురకలు ప్రతినిధి సిరిసిల్ల ఆగష్టు 20 :** ప్రభుత్వం నిర్దేశించిన మేరకు రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.బోయినిపల్లి మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు.మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ, ఆన్‌లైన్‌లో లబ్ధిదారుల వివరాల నమోదు గురించి ఆరా తీశారు.. ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.తనిఖీలో తహసీల్దార్ షరీఫుద్దీన్, తదితరులు ఉన్నారు.

## సిరిసిల్ల టౌన్ ఎస్.ఐగా వెంకట్రాజం

**-జిల్లాలో పలువురు ఎస్.ఐ ల బదిలీలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 20 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలువురు సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. గురువారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేశారు.వెంకట్రాజం వేములవాడ రూరల్ నుండి సిరిసిల్ల టౌన్ ఎస్.ఐగా ఉపేంద్ర చారి,తంగాళ్లపల్లి నుండి ఇల్లంతకుంట ఎస్.ఐగా అశోక్ ఇల్లంతకుంట నుండి తంగాళ్లపల్లి ఎస్.ఐ గా ప్రశాంత్ రెడ్డి,కొనరావుపేట నుండి వేములవాడ రూరల్ ఎస్.ఐ గారామ్మోహన్ వేములవాడ టౌన్ నుండి కొనరవుపేట ఎస్.ఐ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 29 :** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా పోతిరెడ్డిపల్లి గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాలను గురువారం అందజేశారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తోందని నాయకులు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాపర్తి సంధ్య, రాపర్తి రవి,పంజాల సతీష్ గౌడ్, మధుకర్, రాపర్తి కొండల్, చేపూరి రాజు, బిక్షపతి, వార్డు సభ్యులు శ్రీధర్ రెడ్డి, చేపూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారి

# 70వ నక్షత్రం మహోత్సవాలు

**-ఇంటింటా సత్సంగం**
**శ్రీ రామ జయరామ జయ జయ రామ నగర సంకీర్తన**
**-శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట ఆగస్టు 20 :** ఎల్లారెడ్డిపేట మండలంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి 70వ నక్షత్రం మహోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి, శ్రీరామ హృదయ కలశం,సద్ది మద్దుల రెడ్డిసంఘంవద్ద గల్లశ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుండి శ్రీ షిరిడి సాయిబాబా మందిరం వరకు శ్రీరామ జయరామ జయ జయ రామ నామంతో నగర సంకీర్తన చేశారు,శ్రీరామ హృదయ కలశంతో భక్తి శ్రద్ధలతో భజనలు చేసుకుంటూ ఆలయానికి ఊరేగింపుగా వెళ్లి అక్కడ బియ్యాన్ని సమర్పించుకొని శ్రీ విష్ణు సహస్రనామ పారాయణంతో, ఆరాధన చేసి ఆండాళ్ తిరు నక్షత్రం గోదా గోష్టి మహిళా భక్త బృందం 35మంది సభ్యులతో అంగరంగ వైభవంగా జరుపుకొన్నారు.లోక కళ్యాణార్థం ప్రతిరోజు ఉదయం నుంచి సాయంకాలం వరకు ఇంటింటా సత్సంగం, శ్రీరామ జయరామ జయ జయ రామ నామంతో నగర సంకీర్తన విష్ణు సహస్రనామ పారాయణం జరుగుతుందన్నారు.గోదా గోష్టి భక్త మహిళా బృందం ప్రతినిధి ముప్పవరం ఉదయలక్ష్మి నగర సంకీర్తన నిర్వాహకులు గోప్పదాసు విష్ణు సహస్రనామ పారాయణులు గన్న పద్మారెడ్డి గోదా గోష్టి భక్త మహిళా బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన

**-కలెక్టరేట్ ముట్టడికి యత్నం**
**-సిరిసిల్లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97 రద్దు, వసతుల సాధనకై కలెక్టరేట్ ఎదుట తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు**



**చురకలు ప్రతినిధి,సిరిసిల్ల ఆగస్టు 20 :** రాజన్న సిరిసిల్లలో పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళనకు దిగారు. శక్తి స్కీమ్‌ను రద్దు చేయడంతో పాటు జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించి, కలెక్టరేట్ గేటు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, విద్యార్థుల మధ్య కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది. బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించి పాలిటెక్నిక్ విద్యను కాపాడాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ గద్దం నగేష్‌కు వినతిపత్రం అందజేశారు

### ఉద్యమి సాధకుల ఆత్మీయ సమావేశాన్ని

# విజయవంతం చేయాలి

**-జనసేన నియోజకవర్గ అత్యవసర సమావేశంలో నాయకుల పిలుపు**



**చురకలు ప్రతినిధి,మంథని,ఆగస్టు 20 :** తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించనున్న ఉద్యమి సాధకుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని మహాలక్ష్మి గార్డెన్‌లో మాయ రమేష్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యుడు, పెద్దపల్లి-ఆదిలాబాద్ కోఆర్డినేటర్ గొట్టిముక్కల నరేష్‌రెడ్డి, మంథని సంపత్, సైదల శ్రీనివాస్, వీర మహిళ నాయకురాలు జ్యోతి పాల్గొని నియోజకవర్గ నాయకులకు దిశానిర్దేశం చేశారు. మంచిర్యాలను వేదికగా చేసుకుని నిర్వహించనున్న ఉద్యమి సాధకుల ఆత్మీయ సమావేశానికి మంథని నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.మంథని మండలంలో ఆత్మీయ సమావేశం విజయవంతం కోసం మండల కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులుగా తీగల సంతోష్, కాస రంజిత్,సిద్ది కిరణ్,సునీల్,రాజేంద్ర ప్రసాద్‌లను నియమించారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'తిరగబడ్డ మమకారం' లఘుచిత్రం షూటింగ్ ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 20 :** నిరీక్షణ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 'తిరగబడ్డ మమకారం' లఘుచిత్రం షూటింగ్ గురువారం గోదావరిఖని చంద్రశేఖర్ నగర్‌లోని నిరీక్షణ స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఇప్టా జాతీయ సమితి, ప్రజా నాట్యమండలి కళాకారుడు కవ్వంపల్లి స్వామి, సీనియర్ పాత్రికేయులు దయనంద్ గాంధీ, ఎన్టీపీసీఎల్ రిటైర్డ్ ఏడీఈ కె.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి చిత్రీకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో పోతుల చంద్రపాల్ రూపొందించిన లఘు చిత్రాలు సమాజాన్ని ఆలోచింపజేసే సామాజిక అంశాలతో రూపొందించ బడ్డాయని తెలిపారు. అదే తరహాలో 'తిరగబడ్డ మమకారం' కూడా సమాజానికి చక్కటి సందేశాన్ని అందించేలా తెరకెక్కుతోందన్నారు. కన్నవాళ్లను నిరాశ్రయులను చేసినప్పుడు.. తల్లిదండ్రులు తమ మమకారాన్ని చంపుకుని తిరగబడితే ఏర్పడే పరిస్థితులను ఈ చిత్రంలో చూపించనున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రుల పట్ల పిల్లలు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని తెలియజేసేలా ఈ చిత్రం ఉంటుందని తెలిపారు. ఇటీవల లఘుచిత్రాల పేరుతో కొందరు ఇబ్బందికర టైటిల్స్ తో, అభ్యంతరకర దృశ్యాలతో చిత్రాలను రూపొందిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దర్శకులు, నిర్మాతలు వ్యక్తిగత క్రమశిక్షణ పాటిస్తూ సమాజానికి ఉపయోగపడే, సందేశాత్మక చిత్రాలను రూపొందించాలని సూచించారు. 'తిరగబడ్డ మమకారం'కు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించాలని ఆకాంక్షించారు. కాగా గతంలో పలు సామాజిక అంశాలపై లఘుచిత్రాలను రూపొందించిన పోతుల చంద్రపాల్ ఈ చిత్రానికి రచన, దర్శకత్వ బాధ్యతలు చేపట్టగా, సీనియర్ పాత్రికేయులు మేజిక్ రాజా, పోతు శంకరయ్య, సిరిపురం శ్రీనివాస్, సతీష్, శ్రీలత, రజిత, వేదశ్రీ, అస్మిత్ పాల్గుణ, రియా వృంద తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. తిప్పబత్తిని అంజయ్య మేకప్‌మెన్‌గా, కో-డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీరుక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకీన్‌పూర్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**-ఆధునిక భారత సాంకేతిక విప్లవకారుడు రాజీవ్ గాంధీ :జువ్వాడి కృష్ణారావు**



**చురకలు విలేకరి,కోరుట్ల ఆగస్టు 20 :** కోరుట్ల పట్టణంలోని 6వ వార్డు ఏకీన్‌పూర్‌లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, 6వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాణంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. దేశంలో కంప్యూటర్ విప్లవానికి శ్రీకారం చుట్టి ఐటీ రంగానికి పునాదులు వేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. నేడు భారత్ ప్రపంచ ఐటీ హబ్‌గా ఎదగడానికి ఆయన దూరదృష్టి సంస్కరణలే పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కొనేలా దేశాన్ని తీర్చిదిద్దేందుకు రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. ఓటు హక్కు వయోపరిమితిని 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించిన ఘనత ఆయనదేనన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేసి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని కొనియాడారు. కవి రచయిత రాస భూమయ్య మాట్లాడుతూ రాజీవ్ గాంధీ శాంతికాముకుడని, దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి శేఖర్‌రెడ్డి,బన్న రాజేష్,కల్లెం శంకర్‌రెడ్డి, ఊరుమడ్ల వెంకటి,కాశిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్, రాజేష్, స్వప్నకర్, రవి, అశోక్, రాజు, అరుణ్, నారాయణతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 20 :** మెట్ పల్లి మండలంలోని బండలింగాపూర్ హైస్కూల్ పాఠశాలలో గురువారం బాలికలకు హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ లో 14సంవత్సరాలు నిండి ఉన్న బాలికలకు హెచ్పివి టీకాలను వేశారు. 14సంవత్సరాలు నిండిన బాలికలకు సెర్వికల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) రాకుండా ఈ టీకా ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి సంజీవ్, ఉపసర్పంచ్ రాకేష్, అంజలి, ఏఎన్ఎంలు భాగ్యలక్ష్మి, భవాని, సూపర్వైజర్లు రమణ, సుశీల పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక ప్రజా ఉద్యమాలకు సంసిద్ధమవుదాం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 20 :** ఎమ్మార్పీఎస్ సంస్థాగత నూతన నిర్మాణంలో భాగంగా ఎల్లారెడ్డిపేట పట్టణ కమిటీని ఏర్పాటు చేశారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడిగా జేరిపోతుల సతీష్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ కుల, వర్గ, లింగ, మత వివక్షలకు వ్యతిరేకంగా పీడిత వర్గాల హక్కుల కోసం నిరంతరం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక వివక్షలు లేని సమాజ నిర్మాణానికి దీర్ఘకాలిక పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.సమావేశంలో నూతన కమిటీ సభ్యులు, కులబంధువులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రూపా రెడ్డి మృతి ఘటనను టీఆర్ఎస్ఎంఏ తీవ్రంగా ఖండించింది

**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 20 :** నల్గొండలో పదో తరగతి విద్యార్థుల చేతిలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపా రెడ్డి మృతి చెందిన ఘటనను తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (టీఆర్ఎస్ఎంఏ) కోరుట్ల తీవ్రంగా ఖండించింది. ఘటనపై వేగవంతమైన నిష్పక్షపాత దర్యాప్తు జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. ఈ ఘటనను నిరసిస్తూ ఉపాధ్యాయ సమాజానికి సంఘీభావంగా టీఆర్ఎస్ఎంఏ కోరుట్ల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కోరుట్ల కార్గిల్ చౌరస్తాలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి రూపా రెడ్డికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ఎంఏ నాయకులు మాట్లాడుతూ రూపా రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని, ఘటనపై త్వరితగతిన నిష్పక్షపాత దర్యాప్తు నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయులు, పాఠశాలల భద్రతకు కఠినమైన చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ఎంఏ కోరుట్ల అధ్యక్షుడు ఎం.ఏ.బారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల గౌరవం, భద్రత, ప్రతిష్ఠ కోసం టీఆర్ఎస్ఎంఏ ఎల్లప్పుడూ అండగా



నిలుస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల భద్రతను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో టీఆర్ఎస్ఎంఏ కోరుట్ల కార్యదర్శి గుజ్జెటి వెంకటేష్,కోశాధికారి దీపక్ ,పాఠశాల కరస్పాండెంట్లు సత్యనారాయణ,మహదేవ్,శంకర్, చౌకి రమేష్, దామోదర్, సిద్ధార్థ, రాజేంద్ర ప్రసాద్, సుకుమార్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాజ పరిస్థితులే రూపా రెడ్డి హత్యకు దర్పణం

**-హుజురాబాద్లో..రూపారెడ్డి మృతికి సంతాపంగా క్యాండిల్ ర్యాలీ**



**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ ఆగస్టు 20 :** నల్గొండ జిల్లాలో విద్యార్థుల చేతిలో అమానుషంగా హత్యకు గురైన ప్రిన్సిపాల్ రూపారెడ్డి మృతికి సంతాపంగా గురువారం హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ట్రస్మా ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ట్రస్మా ప్రతినిధులు, నాయకులు,ఉపాధ్యాయులు, కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ,నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాబుద్ధులు బోధించే మాతృమూర్తి లాంటి ఉపాధ్యాయురాలిని విద్యార్థులు కత్తులతో పొడిచి చంపడం డబ్బులు దొంగిలించడం యావత్తు సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. సమాజంలో మారుతున్న పరిస్థితులకు ఇది దర్పణం పట్టిందని గుర్తు చేశారు. ఇళ్లల్లో వాతావరణం, సమాజంలో నేర ప్రవృత్తి, దృశ్య మాధ్యమాల్లో నేరాల గురించి ప్రచారం, సెల్ఫోన్లో టీవీలు వార్తలు విద్యార్థులను ప్రభావితం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా ఉండాలంటే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులపై ఓ కన్నేసి ఉంచాలని,వారు ఏం చేస్తున్నారో ఎప్పటికప్పుడు గమనించాల్సిన బాధ్యత ఉపాధ్యా యులపై తల్లిదండ్రులపై ఉందన్నారు. గురువులకు పాదాభివందనం చేయాల్సిన, గౌరవించాల్సిన పదోతరగతి విద్యార్థులే పాసవికంగా ఉపాధ్యాయురాలిని హత్య చేయడం దారుణమన్నారు. విద్యార్థులే..ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోరం సంజీవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వకుళభరణం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పోరెడ్డి రవీందర్‌రెడ్డి, కోశాధికారి కోటేశ్వర్, కరస్పాండెంట్ ఎం.నారాయణరెడ్డి, మాడిశెట్టి ప్రసాద్, పరాంకుశం కిరణ్ కుమార్, బి.రాజ్‌కుమార్, వేణుమాధవ్, షాజు థామస్, పి.సతీష్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాంచందర్ రావు,బండి సంజయ్ వాఖ్యలను

# తీవ్రంగా ఖండించిన కోమటిరెడ్డి

**-సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 20 :** స్వాతంత్రోద్యమంతో సంబంధంలోని బీజేపీ పార్టీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గాంధీ కుటుంబం పై బురుద జల్లాలని చూస్తుందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండి పడ్డారు.స్థానిక మాజీ సు డా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1950 లో భారత జాతీయ కాంగ్రెస్ వందేమాతరం గీతాన్ని జాతీయ గీతంగా ఆమోదించిందని, 1951లో జనసంఘ్ పార్టీ ఆవిర్భవించిందని 1980లో జనసంఘ్ భారతీయ జనతా పార్టీ అయ్యిందని బీజేపీకి కాంగ్రెస్ పార్టీనిగానీ కాంగ్రెస్ నాయకులను గానీ విమర్శించే నైతిక హక్కు లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోనియా గాంధీ,మల్లిఖార్జున ఖర్గే ల పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు,కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను నరేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రెండు సార్లు ప్రధాన మంత్రి గా అవకాశం వచ్చినా సున్నితంగా సోనియా గాంధీ తిరస్కరించారని ఓటమెరుగని నిబద్ధతగల ప్రజా నాయకులు మల్లికార్జున ఖర్గే అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం వైఫల్యాన్ని ప్రశ్నించిన విద్యార్థులపై దమనకాండ జరిపిన బీజేపీపై దేశ వ్యాప్తంగా విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారని ఫీజురీయింబర్స్ మెంట్ పేరుమీద మొసలి కన్నీరు కారుస్తున్నారని 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీతో అంటకాగి 8 లక్షల కోట్ల అప్పుకు కారణం బీజేపీ కూడా కారణమని అప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ ఒక్క రూపాయి ఇవ్వకున్నా పెదవులు తెరవలేదని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.ఈ విలేకరుల సమావేశం లో పర్వతం మల్లేశం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,జీడి రమేష్,ముక్క భాస్కర్,లయక్,మూల కృష్ణారెడ్డి, పెద్దిగారి తిరుపతి,మేకల నర్సయ్య, మామిడి సత్యనారాయణ రెడ్డి,తోట అంజయ్య,గుడిపాటి రమణా రెడ్డి,షెహెన్షా,ఖలీల్,బత్తుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవితకు పునాది వేసిన నేత రాజీవ్ గాంధీ

**-ప్రపంచం గర్వించే విధంగా భారతదేశాన్ని నడిపించిన నాయకులు**
**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 20 :** నేడు ప్రపంచ దేశాలతో పోటీపడి ప్రపంచం గర్వించే విధంగా భారతదేశం ఎదగడానికి కారణం దివంగత నేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని నంది చౌరస్తాలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో భారత దేశానికి కంప్యూటర్లను పరిచయం చేశారని అన్నారు. వారి స్ఫూర్తితో మొదలైన కంప్యూటర్ ఈరోజు సాఫ్ట్ వేర్ రంగంలో భారతదేశానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చిందని అన్నారు. లక్షలాదిమంది నైపుణ్యం పెంచుకొని ప్రపంచ దేశాల్లో సాఫ్ట్ వేర్ రంగాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే యువతకు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఓటు హక్కు వయసు 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి భారతదేశ ప్రజాస్వామ్యంలో యువతను భాగ స్వాములను చేశారని అన్నారు. దేశ ఐక్యత కోసం రాజీవ్ గాంధీ అనేక కార్యక్రమాలు నిర్వహించి ముందుకు సాగారని మంత్రి లక్ష్మణ్ కుమార్ గుర్తు చేశారు. దేశ ప్రజల కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ వంటి మహనీయులు ప్రాణ త్యాగాలు చేశారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతకు సమగ్రతకు పాటుపడాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు వేముల రాజు, సౌళ్ల భీమన్న పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 20 :** నేడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మధ్యాహ్నం 12 గంటలకు జగిత్యాల జిల్లాకు చేరుకొని ధరూర్ క్యాం ప్, జగిత్యాల జిల్లా లో నూతనంగా మంజూరైన జగిత్యాల, మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మాల్యాల, మెట్పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీకి చేరుకుని, మధ్యాహ్నం 1:00 గంటల నుంచి 1:30 గంటల వరకు కాలనీని పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడనున్నారు. మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4:30 గంటల వరకు జగిత్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం 4:30 గంటల నుంచి 7:00 గంటల వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో గృహ నిర్మాణం, రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. మంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# జర్నలిస్టులపై మీ ఏడుపు సిగ్గుచేటు

**-జర్నలిస్టుల ఆందోళనలకు బీఎస్పీ మద్దతు**
**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంత్ గౌడ్**
**-ఐదో రోజుకు చేరిన రిలే దీక్షలు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 20 :** సమాజ హితానికి పాల్పడుతూ, ప్రజా సమస్యలను వెలికి తీస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న, సామాజిక చైతన్యం కోసం పనిచేస్తున్న పాత్రికేయులపై కొందరి ఏడుపు ఏమిటని బీఎస్పీ నేతల ప్రశ్నించారు. హుజూరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం సాగుతున్న ఆందోళనలకు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన శాంతియుత నిరసన దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని గురువారం బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంత్ గౌడ్, బి ఎస్పీ నాయకులు, ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పల్లె ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ.. రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు అవినీతికి పాల్పడి కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారు.. ప్రభుత్వ భూములను కబ్జా చేశారు.. అక్రమాలకు పాల్పడ్డారు.. అని ఆయన మండిపడ్డారు. ప్రతిరోజు.. ప్రభుత్వ అవినీతిని చూస్తున్నాం.. అక్రమాలను వింటున్నాం.. కానీ ప్రభుత్వాలకు ఆ నేతలకు అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదు. వారి వ్యవస్థను వారు రక్షించుకుంటున్నారు. ఒకరికొకరు సహకరించుకుంటున్నారు. కానీ.. నిరుపేద పాత్రికేయులపై నిందలు వేసే ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. హుజురాబాద్ లో ఎన్నో స్థలాలు అక్రమాలకు గురైతే విచారణ జరిగిందా అని ప్రశ్నించారు. కేవలం పాత్రికేయులపై ఏడ్చేవారు.. ఒకసారి తమ కింది నలుపును కూడా చూసుకోవాలని మండిపడ్డారు. ఏం ఉద్ధరించారని జర్నలిస్టులపై కేసులు వేస్తున్నారు.. ఇదేనా మీ సంస్కారం.. మీకు ధైర్యం ఉంటే నిజమైన కబ్జాదారులను బయటికి తీసుకురండి.. బయట పెట్టండి.. విచారణ చేయండి అని సవాల్ చేశారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్య పోరాటమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. 'చలి చీమలు ఏకమై పెద్ద పామును సైతం అంతమొందించినట్లుగా' జర్నలిస్టులంతా ఏకతాటిపై నిలిచి పోరాడాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల నిరంతర ప్రజాసేవను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా ఈ ప్లాట్లను మంజూరు చేసిందని, ఇవి ఏ ఒక్క రాజకీయ పార్టీయో ఇచ్చినవి కావని గుర్తుచేశారు. రాజకీయ వైషమ్యాలు ఏవైనా ఉంటే ఎన్నికల బరిలో తేల్చుకోవాలే తప్ప, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రణవ్.. మాటలకే పరిమితం కావొద్దు..**

జరిగిందేదో జరిగిపోయింది.. గత ప్రభుత్వం అధికారికంగా పట్టాలు ఇచ్చింది.. అది ప్రభుత్వ స్థలమే.. కావాలని కొందరు కేసులు వేశారు.. ఈ విషయాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ప్రణవ్ గుర్తించాలి. ఇది పాత్రికేయుల సమస్య అని సానుభూతి చూపాలి. ఎన్నో అక్రమాలు జరుగుతుంటే మౌనంగా ఉండడం లేదా? హుజురాబాద్లో చెరువులు కుంటల స్థలము కబ్జా కాలేదా? ఎస్సారెస్పీ కాలువల భూములు కబ్జా కాలేదా? వాటిని ఎందుకు ప్రశ్నించరు? కేవలం ముఖ్యమంత్రికి, అధిష్టానానికి శుభాకాంక్షలు తెలపడానికే పరిమితం కాకుండా, ఈ వివాదాన్ని సీఎం, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

**జర్నలిస్టుల ఉద్యమాన్ని నీరుగార్చే కుట్ర...**

**- కొలిపాక సమ్మయ్య**

ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేత గూడూరు స్వామి రెడ్డి జర్నలిస్టుల న్యాయమైన ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కృత్రిమ ఉద్యమాలను సృష్టిస్తూ పన్నాగం పన్నుతున్నారని మండిపడ్డారు. ఇప్పల నర్సింగాపూర్, దమ్మక్కపేట గ్రామాల ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలు గ్రామానికి చెందినవంటూ వారిలో విషబీజాలు నాటే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామాల ప్రజలు ఆయన మాయమాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

**హోరెత్తిన నినాదాలు.. నల్ల బెలూన్లతో నిరసన...**

ఐదో రోజు నిరసనలో భాగంగా జర్నలిస్టులు ఆకాశంలోకి నల్ల బెలూన్లను ఎగురవేసి వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. డప్పు చప్పుళ్లతో కాంగ్రెస్ నేత గూడూరు స్వామి రెడ్డి వైఖరికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. తక్షణమే జర్నలిస్టుల స్థలాలపై వేసిన కోర్టు కేసును ఉపసంహరించుకోవాలని, "మా స్థలాలు మాకు ఇవ్వాలి.. మా హక్కులు కాపాడాలి" అంటూ నినదించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కళాకారుల ఆటపాటలు, గేయాలు దీక్షా శిబిరంలో పాల్గొన్న వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు, బీఎస్పీ నాయకులు గిన్నారపు మహేందర్, వేల్పుల మల్లేష్, అంబాల ప్రభాకర్, ఇల్లందుల రమేష్, మంద సమ్మయ్య, దొడ్డ సమ్మయ్య, జేఏసీ నాయకులు వేల్పుల రత్నం , చందుపట్ల జనార్ధన్, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు ఘనత రాజీవ్ గాంధీదే



**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 20 :** ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు ఓటు హక్కును 21 ఏళ్ల నుండి 18 ఏళ్ళకు తగ్గించిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 61వ సవరణ శాసనసభ, లోక్ సభలో ఓటు వేసే వయస్సును 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించేందుకు భారత రాజ్యాంగంలోని 326వ ఆదికరణ సవరణ బిల్లును 1989 మార్చి28 న ఆమోదం చేశారన్నారు. ఐటీ పితామహుడు అతిపిన్న వయసులోనే భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్ప యోధుడు, ఆధునిక భారతవానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషితో పాటు కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటి పెల్లి గంగారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు లౌవుడియా సురేందర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ, నాయకులు కోల శ్రీనివాస్, తంగేళ్ల రమేష్, పడిగెల రవీందర్, గన్నె రాజారెడ్డి, అచ్యుతరావు, బాపురపు నర్సయ్య, పిప్పోజి మహేందర్ బాబు, మున్ను, సుధావేణి మురళి, మరిపెల్లి శ్రీనివాస్, కటుకం రాజేశం, సామల్ల వేణు, మోహన్ రెడ్డి, లింగన్న, ఆరె శీను, కృష్ణ, భూమేష్, దీపక్, అనుమండ్ల చంద్ర తేజ, కాసవేని రాజేష్, జలపతి, కొత్తపెల్లి అరవింద్, కటుకం సాయి తదితరులు పాల్గొన్నారు.